



# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక





www.gauthamnews.com | Email ID: gauthamnews@gmail.com | ఎడిటర్ : భీముడు నాయక్ | సోమవారం, జనవరి 01 2024

### శ్వేతపత్రాలు హామీల

# ఎగవేతల పత్రాలా..?

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**హైదరాబాద్ :** శ్వేత పత్రాలు హామీల ఎగవేతల పత్రాలా? అనే అనుమానం కలుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ఎల్పీలో ఆదివారం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందరోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోందని, మార్చి 17తో వంద రోజులు పూర్తవుతాయన్నారు. జిల్లాల్లో పర్యటించినపుడు రైతుబంధు ఇంకా తమకు రాలేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకుంటున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముంచుకొస్తున్నాయని, ఫిబ్రవరి నెలాఖరులో షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందన్నారు. కోడ్ వస్తే గ్యారంటీల అమలులో మరింత జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌లోపే ఆరు గ్యారంటీల్లోని పదమూడు హామీలు అమలు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

**విధానపరమైన నిర్ణయాలు తీసుకొని జీవోలు ఇవ్వాలి**

కోడ్ పేరిట గ్యారంటీల దాటవేత జరుగుతుందా? అనే అనుమానాలున్నాయని హరీశ్‌రావు అన్నారు. గ్యారంటీలకు సంబంధించి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుని జీవోలు విడుదల చేస్తే కోడ్ వచ్చినా ఇబ్బందులేమీ ఉండవన్నారు. శ్వేత పత్రాలు కూడా హామీల ఎగవేతల పత్రాలా? అనే అనుమానాలున్నాయని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించామన్నారు. ప్రభుత్వం గ్యారంటీలకు సంబంధించి ఏం చేసినా ఫిబ్రవరి 20వ తేదీలోగానే చేయాలన్నారు. ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెడితేనే హామీల అమలు సాధ్యపడుతుందన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టక పోతే అన్నిటికీ కోతలు తప్పవన్నారు.

**యాసంగిలోనైనా ధాన్యానికి బోనస్ ఇవ్వాలి**

మరో కీలక మైన హామీ రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ప్రకటించడమని, ఈ ఖరీఫ్‌లో ఎలాగూ బోనస్ ఇవ్వలేదని.. యాసంగి పంట కూడా పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే వస్తుందన్నారు. పంటకు బోనస్‌పై ఇప్పుడు విధానపరమైన



నిర్ణయం తీసుకోకపోతే యాసంగిలో రైతులు నష్టపోతారన్నారు. డిసెంబర్ 9 నాడే రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఆసరా పెన్షన్ల పెంపు, 200 యూనిట్ల లోపు విద్యుత్ బకాయిల మాఫీ అమలు చేస్తామని రేవంత్ ఎన్నికల సభల్లో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. డిసెంబర్ 9 గడిచిపోయినా వాటి అమలు కాలేదని ప్రజలు ఆందోళనలో ఉన్నారన్నారు.

రైతుబంధు డబ్బులపై మా ప్రభుత్వం అపుడు ప్రతిరోజూ ప్రెస్‌నోట్ ఇచ్చేదన్నారు. అసెంబ్లీలో శ్వేతపత్రాలు ఇచ్చిన వారికి రైతుబంధు డబ్బులపై ప్రతి రోజూ ప్రెస్‌నోట్ ఇవ్వడంలో ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీరు చూస్తుంటే దాటవేత ఎగవేత అన్నట్టుగా ఉందని ఆరోపించారు.

**రూ.10లక్షల ఆరోగ్యశ్రీ ఎంత మందికి వర్తించిందో..?**

ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.పది లక్షల పెంచామన్నారని.. ఎంత మందికి వర్తించిందో వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పది లక్షల ఆరోగ్య శ్రీ అమలైందని చెప్పారు. ఈ ప్రభుత్వం చేయబోయే అప్పును సైతం మొన్నటి శ్వేతపత్రంలో చూపించారన్నారు. ఆర్బీఐకి రూ.13వేల కోట్ల అప్పు తీసుకోవడానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని వార్తల్లో చూశానన్నారు. డిసెంబర్‌లో రూ.1400కోట్ల అప్పు తెచ్చుకున్నారని తెలిసిందన్నారు. నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి, రాహుల్, ప్రియాంక ఇచ్చిన హామీలకు విరుద్ధంగా మాట్లాడారన్నారు. జాబ్ కేలండర్ ప్రకటించిన వాళ్లు ఇప్పటి నుంచే మార్గదర్శకాలు రూపొందించుకోవాలని కదా? అని ప్రశ్నించారు. గ్యారంటీలు ఇచ్చినప్పుడు బడ్జెట్ గుర్తించి కాంగ్రెస్ వాళ్లకు అవగాహన లేదా? అని ప్రశ్నించారు. గ్యారంటీలపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిందేనన్నారు.

**వాహనాలను దాచిపెట్టారని సీఎం స్థాయి వ్యక్తి మాట్లాడడం సరికాదు**

సీఎం స్థాయి వ్యక్తి వాహనాలు దాచిపెట్టడం అని మాట్లాడటం సరికాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం దాచడం ఏం ఉంటుందని ప్రశ్నించారు. బులెట్ ప్రూఫ్ కోసం వాహనాలు ఎవ్వరైనా విజయవాడకు పంపాల్సిందేనన్నారు. అవి సీఎం వాడుకోరా? ప్రభుత్వం వాడుకోదా? అని ప్రశ్నించారు. ప్రతి భవన్‌లో అన్ని రూంలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు అన్నారని.. ఇప్పుడు డిప్యూటీ సీఎం, మిగతా వారు ప్రగతి భవన్‌లో ఉంటున్నారని.. ఎన్ని గదులు ఉన్నాయో వారే చెప్పాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోగా కాంగ్రెస్ గ్యారెంటీలకు మార్గదర్శకాలు ఇచ్చి జీవోలు విడుదల చేయాలన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడితేనే గ్యారంటీలు సరిగా అమలవుతాయని.. లేకపోతే అన్నింటికీ కోతలు తప్పవన్నారు.

# నూతన ఏడాదికి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం 'రైతు మహిళ యువత నామ సంవత్సరం'గా సంకల్పం తీసుకున్నామని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని సీఎం రేవంత్ వెల్లడించారు. కాగా, కొత్త ఏడాది సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..'మీ అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. నిర్భందాలు, ఇనుప కంచెలను తొలగించాం. పాలనలో ప్రజలను భాగస్వాములను చేశాం. ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌరులకు స్వేచ్ఛ ఉంటుందన్న హామీని నిలబెట్టుకున్నాం. ఆరింటిలో రెండు గ్యారెంటీలు అమలు చేశాం. కొత్త ఏడాదిలో మిగతా గ్యారెంటీల అమలుకు సిద్ధంగా ఉన్నాం. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమం అందాలి. అభివృద్ధిలో రాష్ట్రం అగ్రభాగాన ఉండాలి అన్నది మన ప్రభుత్వ ఆకాంక్ష. యువత భవిత మాకు ప్రాధాన్యం.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు అందించి.. వారి భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నాం. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు సమూల ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైతుల విషయంలో ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం. ఈ నూతన సంవత్సరం 'రైతు మహిళ యువత నామ సంవత్సరం'గా సంకల్పం తీసుకున్నాం. గత పాలనలో స్తంభించినపోయిన పాలన వ్యవస్థ సమూల ప్రక్షాళనకు సంకల్పించాం. ప్రజా పాలనకు అనుగుణంగా వ్యవస్థల పునర్ వ్యవస్థీకరణ జరుగుతోంది. ప్రజల గోడు వినేందుకు ప్రజా భవన్‌లో ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. కార్యనిర్వాహక వ్యవస్థలో మానవీయత జోడించే ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వంలో చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిపుష్ఠం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం.

అతి త్వరలో వారి ఆశలు ఫలిస్తాయి.

అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి. అధికారం కోల్పోయిన దుగ్ధ, ఈర్శ్య తో కొందరు అధములు చేసే తప్పుడు ప్రచారాలు, అసత్య ప్రకటనలతో గందరగోళపడవద్దు. ఇది గత పాలన కాదు.. జన పాలన. ప్రతీ పౌరుడు ఈ ప్రభుత్వాన్ని చేరుకునేందుకు 24 గంటలు ద్వారాలు తెరిచే ఉంటాయి. అమరులు, ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు సేకరిస్తున్నాం. ఆ కేసుల నుండి విముక్తి కల్పించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.

### దేశంలో కొత్తగా

# 841 కరోనా కేసులు

**న్యూఢిల్లీ:** దేశంలో కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తున్నది. కొత్తరూపు సంతరించుకున్న కోవిడ్.. జేఎన్.1 సబ్‌వేరియంట్ రూపంలో వేగంగా విస్తరిస్తున్నది. దీంతో ఆదివారం కొత్తగా 841 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గత ఏడు నెలల్లో ఒకేరోజు ఇంత పెద్ద సంఖ్యలో కేసులు నమోదవడం ఇదే మొదటిసారి. కాగా, తాజా కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,309కి చేరింది. అదేవిధంగా కొత్తగా



మరో ముగ్గురు మరణించారు. వారంతా కేరళ, కర్ణాటక, బీహార్‌కు చెందినవారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. 2020లో వైరస్ వ్యాప్తి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దేశంలో కరోనా కేసుల సంఖ్య 4.50 కోట్లు (4,50,13,272) దాటింది. ఇందులో 5,33,361 మంది మరణించారు. మరో 4,44,75,602 మంది కోలుకున్నారు. దీంతో రికవరీ రేటు 98.81 శాతంగా ఉన్నది. నేటివరకు 220.67 కోట్ల కరోనా వ్యాక్సిన్లను ప్రభుత్వం పంపిణీ చేసింది. కాగా, ఇప్పటివరకు దేశంలో 178 జేఎన్.1 కేసులు నమోదయ్యాయి. 47 మంది మరణించారు. ఇందులో అత్యధికంగా గోవాలో 47, కేరళలో 41, గుజరాత్‌లో 36, కర్ణాటకలో 34 చొప్పున ఉన్నాయి.

## మహిళల ఉచిత ప్రయాణంతో పెరిగిన రద్దీ..

### కీలక నిర్ణయం తీసుకున్న టీఎస్ఆర్టీసీ

**హైదరాబాద్ :** మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగిన నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జారీ చేసే ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను ఉపసంహరించుకుంది. ఈ మేరకు ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను రేపటి నుంచి పూర్తిగా



నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

"ఫ్యామిలీ-24, టీ-6 టికెట్లను జారీ చేయాలంటే ప్రయాణికుల గుర్తింపు కార్డులను కండక్టర్లు చూడాలి. వారి వయసు నమోదు చేయాల్సి ఉంటుంది. మహాలక్ష్మీ స్కీం వల్ల రద్దీ పెరగడంతో ఫ్యామిలీ-24, టీ-6 జారీకి కండక్టర్లకు చాలా సమయం పడుతోంది. ఫలితంగా సర్వీసుల ప్రయాణ సమయం కూడా పెరుగుతోంది. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించవద్దనే ఉద్దేశ్యంతో ఫ్యామిలీ-24, టి-6 టికెట్లను ఉపసంహరించాలని సంస్థ నిర్ణయించింది. రేపటి నుంచి ఈ టికెట్లను జారీ చేయడం లేదు." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

## రాష్ట్రంలో ఇద్దరు ఐపీఎస్ అధికారుల బదిలీ

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇద్దరు ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. నల్గొండ ఎస్పీగా చందనాదీప్తిని ప్రభుత్వం నియమించింది. సీఐడీ ఉమెన్ ప్రొటెక్షన్ ఎస్పీగా అపూర్వరావును బదిలీ చేసింది. ప్రస్తుతం నల్గొండ ఎస్పీగా కొనసాగుతున్న అపూర్వరావును బదిలీ చేసిన ప్రభుత్వం ఆమె స్థానంలో వేకెన్సీ రిజర్వ్‌లో ఉన్న చందనా దీప్తిని నల్గొండ ఎస్పీగా నియమించింది. అపూర్వరావుకు ఐసీడీ ఉమెన్ ప్రొటెక్షన్ ఎస్పీగా బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. చందనా దీప్తి ఇంతకు ముందు నార్త్ జోన్ డీసీపీగా పని చేశారు. ఇటీవల పలువురు ఐపీఎస్‌లను బదిలీ చేసిన ప్రభుత్వం.. చందనాదీప్తిని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేసింది.

### శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి హరి హర సేవా సమితి ఆధ్వర్యంలో తేజవత్ భీముడు నాయక్ గౌతమ్ న్యూస్ ఎడిటర్ నా కూతురు సోనాక్షి కన్నె స్వామి ఇరుముడి









## దేశ బిడ్డలకు మెడల్స్ కంటే ఆత్మగౌరవమే ముఖ్యం

### : వినేష్ ఫొగట్ ఉదంతంపై రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : రెండుసార్లు వరల్డ్ చాంపియన్‌షిప్ మెడల్స్ గెలుచుకున్న రెజ్లర్ వినేష్ ఫొగట్ ఖేల్ రత్న, అర్జున అవార్డ్‌ను తిరిగి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీవిమర్శలు గుప్పించారు. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా బ్రిజ్ భూషణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ ఎన్నికకు నిరసనగా వినేష్ ఫొగట్ అవార్డులను వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ దేశ బిడ్డలకు ఆత్మ గౌరవం ముఖ్యమని, ఆ తర్వాతే ఏ మెడల్స్ అయినా గౌరవమైనా అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

# చేగుంట మండల ప్రజలకునూతన సంవత్సర శుభాకాంక్షలు..

### మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు భాగ్యరాజ్



**మెదక్, గౌతమ్ న్యూస్, డిసెంబర్ 31:-** మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు భాగ్యరాజు మెదక్ జిల్లా ప్రజలకు, చేగుంట మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా జర్నలిస్టులకు భాగ్యరాజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం ముగించుకొని 20 24 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిప ంటలు, పశువులు ఆయురారోగ్యాలతో నిండు నూరే ళ్లు సంతోషంగా ఉండాలని భాగ్యరాజ్ తెలిపారు.

# కొల్చారం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### – బి ఆర్ ఎస్ యువత విభాగం అధ్యక్షుడు సంతోష్ రావు....



**మెదక్, గౌతమ్ న్యూస్ డిసెంబర్ 31 :-** మెదక్ జిల్లా కొల్చారం మండలం బి ఆర్ ఎస్ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు కొల్చారం మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా జర్నలిస్టులకు సంతోష్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం ముగించుకొని 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు, పశువులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని సంతోష్ రావు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం బుడిముత్యాల నాయుడు



**అనకాపల్లి,ప్రతినిధి గౌతమ్ న్యూస్ డిసెంబరు,31.** రానున్న సంవత్సరం (2024) రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెంది ప్రజలంతా నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధిలో మైలురాయికి శ్రీకారం చుట్టామని, వచ్చే సంవత్సరం అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో మరింత ఆశాజనకంగా వుంటుందని తారువలోని తన క్యాంపు కార్యాలయం నుండి పేర్కొన్నారు.

# కొత్తసంవత్సరాలువస్తువుంటాయ్, పోతుంటాయ్..కానీపోయినప్రాణలుతిరిగిరావు..



**టేకులపల్లి (గౌతమ్ న్యూస్) డిసెంబర్ 31:**నూతన సంవత్సర ఉత్సహ వేడుకల్లో అతిగా మద్య సేవనం వల్ల జరిగే నష్టంలో ప్రతి సంవత్సరం సొంతవారి దుఃఖానికి, కన్నవారి గుండెకోతకు, కట్టుకున్న వారి కన్నీళ్లకు,కుమిలిపోయే తోబుట్టువుల వేదనకు కారణం అవ్వకండి.. తాగిన మైకంలో ఉన్నపుడు మనకోసం ఇంట్లో తల్లిదండ్రులు, పెళ్ళాం పిల్లలు ఎదురుచూస్తున్న విషయం జ్ఞాపకంలో ఉంచుకుని డ్రైవింగ్ చేసి, సేఫ్ గా ఇల్లు చేరండి..

రేపు ఒక్కరోజు క్యాలెండర్ సంఖ్య మారుతుంది అంతే.. మనదికాని సంస్కృతి అయిన సరే పాటిస్తున్నాం. కానీ దయచేసి ఈ రోజు కుటుంబ సభ్యులతో బయటికి వెళ్లే ప్రయత్నం చేయకండి మనం కరెక్టుగా ఉన్నా నేటి రాత్రి ప్రభావం చాలా ప్రమాదంగా ఉంటుంది. కావున మీ పిల్లల సంరక్షణ పట్ల కూడా జాగ్రత్త వహించండి.

చాలామంది ఆత్మీయ స్నేహితులను కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల మనోవేదన చూసిన అనుభవం ఇప్పటికీ కళ్ళముందు మెదులుతోంది. దయచేసి జాగ్రత్తలు తీసుకోవాలని టేకులపల్లి అయినా నివాసి మర్కోడు మాజీ హెచ్ఎం ధరావత్ చినేశ్వరావు సూచించారు....

# కశింకోటలో ఓటరు నమోదుపై,భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం

టీడీపీ మ్యానిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి.. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ.



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ డిసెంబర్ 31** 18ఏళ్లు నిండిన యువత ఓటరు నమోదుపై దృష్టి సారించండి...రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ– జనసేన పొత్తు...నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడమే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు పనిచేయాలి...100రోజులలో సైకో జగన్ రెడ్డి పాలన అంతం ఖాయం– మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడమే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు పనిచేయాలి అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు.100రోజులలో రాష్ట్రానికీ పట్టిన సైకో జగన్ రెడ్డి పాలన అంతం ఖాయం అని హెచ్చరించారు.టీడీపీ మ్యానిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళలాని కోరారు.ప్రతి గ్రామంలో 18ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకునే విధానంగా టీడీపి శ్రేణులు దృష్టి సారించాలని సూచించారు.ఈ రోజు కశింకోటలో బూత్ యూనిట్ క్లస్టర్ ఇంఛార్జిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత వారిదే అని అన్నారు. రాష్ట్రం, భావి తరాల భవిష్యత్తు కోసమే టీడీపీ జనసేన పొత్తు అనీ అన్నారు.10రోజులలో వైకాపా ఖాళీ అవ్వడం ఖాయం అని అన్నారు. ఒక చోట అవినీతి చేసిన వైకాపా ఎమ్మెల్యేలు ఇంకో చోటుకు వెళ్లిపోతే ఎలా మంచివారు అవుతారో చెప్పాలని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక నేరగాడు అని, వైకాపా ఎమ్మెల్యే లకూ, మంత్రులకు ఎలా ఆర్థిక నేరాలు చెయ్యలో ఆయన ట్రైనింగ్ ఇచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవభారతావానికి నూతన క్రిమినల్ చట్టాలు

## సమాజంపై వాటి ప్రభావం...!

## గుగులోతు శేఖర్ నాయక్ అడ్వకేట్



**హైదరాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31 గౌతమ్ న్యూస్ :**
మన దేశంలో స్వాతంత్రానికి పూర్వం బ్రిటిష్ ప్రభుత్వం లా కమిషన్స్ లను వరుసగా 1834, 1853, 1861, 1879 సంవత్సరాలలో వేసి వివిధ చట్టాల రూపకల్పనకు నాంది పలికిన మన దేశంలో ఉన్న ప్రస్తుత క్రిమినల్ చట్టాలైన భారతీయ శిక్ష స్మృతి –1860 (ఇండియన్ పీనల్ కోడ్), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ –1898 మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ –1872 ను రూపొందించారు. కానీ ప్రస్తుతం ఇవే చట్టాలను నూతనంగా రూపొందించడానికి ప్రస్తుత భారత కేంద్ర ప్రభుత్వం పావులు కాదుముతు మార్చి 2020 సంవత్సరములో నూతన క్రిమినల్ చట్టాల మార్పులు చేర్పులను ప్రతిపాదనలు,సూచనలు చేయడానికి కేంద్ర హెూంశాఖ ఆదేశాలతో డాక్టర్ రణబీర్ సింగ్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసినారు. ఈ కమిటీ చేసిన ప్రతిపాదనలపై ఫిబ్రవరి 2020 సంవత్సరములో ప్రస్తుత భారత కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకు అవకాశాన్ని ప్రజలందరికీ ఇచ్చి, చరిత్రలో మొదటిసరిగా చట్టాల రూపకల్పనలో ఒక ప్రత్యేక విధానం ద్వారా ప్రజల సూచనలను తీసుకున్నది ఈ విధంగా గత, ప్రస్తుత క్రిమినల్ చట్టాల రూపకల్పనకు మార్పులను చర్యలు తీసుకున్నారు అయితే వీటి ప్రభావం సమాజంలో భిన్నమైన రీతిలో ఉండనుంది .

**గతంలో ఉన్న క్రిమినల్ చట్టాల లోపాలు.....**

గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలైన ఇండియన్ (పీనల్ కోడ్ –1860, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్– 1898, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ –1872) లను రూపొందించింది బ్రిటిష్ ప్రభుత్వం కావడం. భారతదేశ వనరులను దోపిడీ చేసి తమ దేశానికి తరలించడమే ప్రధాన లక్ష్యంగా రూపొందించడం. భారతీయులను అణచివేసే కుట్రతో, తీవ్రమైన వ్యతిరేకతను చూపించే భావంతో చట్టాల రూపకల్పన చేశారని చెప్పవచ్చు. ఒక విధంగా భారతీయుల స్వేచ్ఛ, స్వాతంత్రానికి ఉక్కుపాదంతో అణిచివేసే ప్రయత్నం చేయడానికి అనేక సెక్షన్లను పొందుపరచాలని చెప్పవచ్చు. వారు చేసిన ఈ క్రిమినల్ చట్టాల్లో దాదాపు 400 సార్లు "బ్రిటిష్ క్రౌన్ " అనే పదాన్ని వినియోగించారు. బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ఈ క్రిమినల్ చట్టాలను ఇప్పటికీ అంటే దాదాపు 75 సంవత్సరాలుగా ఇంకా అమలులో ఉండటం ఒక చేదు అనుభవం లాంటిదే. ఈ చట్టాల అమలులో క్లిష్టమైన నిర్మాణం ఉండటం వలన న్యాయస్థానాల్లో తీర్పు ఆలస్యం అవుతుంది.

పై విధంగా గతంలో బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిమినల్ చట్టాలు వివిధ రకాలుగా ప్రస్తుత కాలానికి సరితూగటం లేదని వాటి మార్పు మన దేశ విధివిధానాలను, భవిష్యత్తును అనుసరించే విధంగా ఉంటే మంచిదని భావించవచ్చు. బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ఈ క్రిమినల్ చట్టాలు వలసవాద, వలసపీడిత ధోరణిలో ఉన్నట్టు భావించవచ్చు.

**ప్రస్తుత క్రిమినల్ చట్టాల నిర్మాణం....**

గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలను మారుస్తూ కొన్ని చేర్పులు చేస్తూ వాటి స్థానంలో నూతన క్రిమినల్ చట్టాలను (భారతీయ న్యాయ సంహిత –2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత– 2023, భారతీయ సాక్ష్య సంహిత– 2023) లను తీసుకువచ్చారు. గతంలో ఉన్న ఇండియన్ పీనల్ కోడ్– 1860 లో 576 సెక్షన్లు ఉండగా ఇందులో 175 సెక్షన్లను సవరించారు 8 నూతన సెక్షన్స్ లను తీసుకువచ్చారు. 22 సెక్షన్లను తొలగించారు. ఈ విధంగా ఇదే చట్టం స్థానంలో మారుస్తూ తెచ్చిన నూతన భారతీయ న్యాయ సంహిత–2023 చట్టంలో 358 సెక్షన్లు ఉన్నాయి. ఈ చట్టం ప్రధానంగా అసలు ఏది నేరం, నేరం చేసిన వారిని శిక్షించే పద్ధతిని తెలియజేస్తుంది. గతంలో ఉన్న క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ –1973 లో 484 సెక్షన్లు ఉండగా ప్రస్తుతం దీని స్థానంలో తెచ్చిన భారతీయ నాగరిక్ సురక్ష సంహిత – 2023 లో 531 సెక్షన్లు ఉన్నాయి ఈ చట్టం ప్రధానంగా వ్యక్తినిర్బంధం, విచారణ, నిర్బంధించిన వ్యక్తికి జామీను ఇచ్చు పద్ధతి కేసు పూర్తి వ్యవహార శైలిని తెలియజేస్తుంది. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ –1872లో 167 సెక్షన్లు ఉండగా ప్రస్తుతం దాని స్థానంలో వచ్చిన నూతన చట్టమైన భారతీయ సాక్ష్య సహిత– 2023 చట్టంలో 170 సెక్షన్లు ఉన్నాయి ఈ చట్టం ప్రధానంగా ఒక కేసులో అనుమతించదగ్గ సాక్ష్యం గురించి, సాక్ష్య నిరూపణ బాధ్యతను, నిపుణులు అభిప్రాయాల గురించి తెలియజేస్తుంది.

**నూతన క్రిమినల్ చట్టాలలో ప్రధానమైన మార్పులు, చేర్పులు...**

ఈ నూతన క్రిమినల్ చట్టాలలో సరికొత్త నేరాలుగా సెక్షన్109– వ్యవస్థీకృత నేరం, సెక్షన్110 – చిన్న వ్యవస్టికృత నేరాలు, సెక్షన్302– స్నాచింగ్ (అపహరణ), సెక్షన్101(2) – మోబ్ లైంచింగ్ (ముకోన్మాదం), వివాహం చేసుకోవడం అనే నకిలీ వాగ్దానం, సెక్షన్111– ఉగ్రవాద చర్య యొక్క నేరం, పొంజి స్కీం, సెక్షన్150– భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత మరియు ఏకగ్రతను కాపాడటం, %వతీశీ% ఫైర్, %వ–ఖీ×=%'%ం% రిజిస్ట్రేషన్ లను, ప్రశ్నాపత్రాల లీకేజీ లను చేర్చారు. ముఖ్యంగా నూతన భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లో సెక్షన్ 105 ప్రకారం సెర్చ్ , సీజర్ ప్రొసీజర్ ని ఆడియో, వీడియో ద్వారా అనుమతించే అధికారం ఇచ్చారు. భారతీయ సాక్ష్య సంహిత లో సెక్షన్ 61 ప్రకారం ఎలక్ట్రానిక్, డిజిటల్ రికార్డింగ్ ని సాక్ష్యంగా అనుమతించడం ప్రస్తుత కాలంలో ఒక ప్రధాన అంశం. ఎలక్ట్రానిక్ డిజిటల్ రికార్డింగ్ లను ప్రాథమిక ఆధారంగా పేర్కొన్నారు. తొలగించిన వాటిలో గతంలో ఇండియన్ పీనల్ కోడ్ ఉన్న సెక్షన్124(%ూ%) – రాజ ద్రోహం, సెక్షన్309– ఆత్మహత్యాయత్నం అనే అంశాలు ప్రధానంగా నిలుస్తాయి. వీటిని నేర జాబితా నుండి తీసివేయడం అత్యంత సరైన నిర్ణయంగా భావించవచ్చు. ఈ నూతన చట్టాలు ఉగ్రవాదం, వేర్పాటు వాదం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసే సాయుధ తిరుగుబాటు, అనుచివేతకు కఠినమైన విధి విధానాలను రూపొందించారు.

**నూతన క్రిమినల్ చట్టాల ముఖ్య ఉద్దేశం...**

ఈ నూతన చట్టాల ముఖ్య ఉద్దేశం సరైన న్యాయాన్ని సత్వరంగా అందించడమే అని తెలుస్తుంది. కాలపరిమితి విధింపు అంటే ఒక కేసు నమోదైనప్పుడు నుండి 3 సంవత్సరములో ఆ కేసును పూర్తిగా విచారించి న్యాయస్థానం నుండి తీర్పు ఇవ్వాలనే విధానాన్ని చట్టంలో చేర్చారు. ఈ విధానములో ఇకపై న్యాయస్థానంలో జాప్యం తగ్గడం వల్ల ప్రజలు అనేక సమస్యలు అతి తక్కువ కాలం లోనే పరిష్కరించబడుతాయి. ఈ చట్టాలు శిక్షల కోసమే కాకుండా సత్వర న్యాయం, న్యాయపరమైన విచారణ, న్యాయమైన పరిహారం ప్రజలకు అందజేసేందుకు రూపొందించడం అత్యంత కీలకమైన అంశంగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఇంకా బ్రిటిష్ వారి ప్రాబల్యం మన దేశ చట్టాల్లో ఉండటం అనేది మన దేశ ఔన్నత్యాన్ని తగ్గించే దిశగా ఉన్నందున, మన దేశ ఔన్నత్యాన్ని పెంపొందించే విధంగా మార్పు చేయడం అనివార్యం.

# మన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ కరణం ధర్మశ్రీ



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ డిసెంబర్ 31** ప్రభుత్వ విప్,చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదివారం చోడవరం పట్టణంలోని ఎడ్ల వీధికి చెందిన వైయస్సార్ పార్టీ నేతలు ఆధ్వర్యంలో తలుపులమ్మ తల్లి లోవలో నిర్వహించిన వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆత్మీయతకు వన భోజనాలు నిదర్శనంగా నిలుస్తాయని ఈ సందర్బంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం పట్టణ వైసీపీ అధ్యక్షులు దేవరపల్లి సత్య,నాయకులు నెహ్రు, కన్నంపాలెం ఈశ్వరరావు, ఉప్పల బాబు,బొడ్డు శ్రీరామమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మెదక్ జిల్లా అదనపు ఎస్పి ఎస్.మహేందర్



**మెదక్, గౌతమ్ న్యూస్ డిసెంబర్ 31:-** నిత్యం సవాళ్లతో కూడుకున్న పోలీసు వృత్తికి ఏరోజుకారోజు కొత్తదనం ఉంటుందని, ప్రజల సంతోషాలే మనకు వేడుకలు అవుతాయని జిల్లా అదనపు ఎస్.పి .ఎస్.మహేందర్ అన్నారు. 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భాంగా అదనపు ఎస్.పి అడ్మిన్ మహేందర్ మాట్లాడుతూ. ఒక ఏడాది కాలంలో మన జయాపజయాలను బేరీజు వేసుకుని మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుందామని అన్నారు. నిన్నటికన్నా మెరుగైన ఫలితాలు రాబట్టుకునేందుకు, వృత్తి నైపుణ్యాలకు మెరుగు పెట్టుకోవడం, ఆచరణలో పెట్టడానికి ఇటువంటి సందర్భాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. మెద జిల్లా ప్రజలు పోలీసు శాఖ పట్ల స్నేహపూర్వకంగా ఉండడం ఎంతో సంతోషకరమని, ఈ బంధాన్ని పటిష్టపరచడంలో మనం నిరంతరం కృషి చేద్దామని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో గతేడాది సాధించిన ఉత్తమ ఫలితాలకు సిబ్బంది చేసిన కృషి అద్వితీయమని, లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళదామని జిల్లా అదనపు ఎస్.పి .ఎస్.మహేందర్ పిలుపునిచ్చారు. పోలీసు సిబ్బంది, కుటుంబాలు, జిల్లా ప్రజలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లా ప్రజలతో పాటు ప్రజాప్రతినిదులకు, పాత్రికేయులకు పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేసే అన్నీ శాఖల అధికారులకు, సిబ్బందికి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఏజెన్సీలో ఇష్ట రాజ్యాంగ ప్రవేటు వ్యాపారాలు

### బస్తాకి రెండు కేజీల తరుగు

### లైసెన్స్ లేకుండానే మొక్కజొన్న ధాన్యం కొనుగోలు అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయాన్ని గండి డబ్బుల కోసం నేలలకొద్ది తిప్పుకుంటున్న వ్యాపారులు.

### " ఆదివాసి గిరిజన రైతులను మోసం చేసి లక్షల్లో దోచుకుంటున్న వైనం, మామూలు మత్తులో సంబంధిత అధికారులు



**టేకులపల్లి(గౌతమ్ న్యూస్) డిసెంబర్ 31**టేకులపల్లి అరుగాలం కష్టపడిన రైతుకు ఫలితం దగ్గడం లేదు అన్నదాతల దళాలను దోచుకుంటున్నారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను అమ్ముకునే విషయంలో అడుగడుగున మోసపోతున్నారు. ప్రభుత్నం అరుకుంటాయనుకున్న దాన్యం కొనుగోలు కేంద్రాలు వారిని గాలికొదిలేశాయి. ఇది అసరాగా చేసుకున్న దళారులు మాయమాటలతో రైతులను మోసం చేస్తున్నారు. దళారుల మాయజలాన్ని అరికట్టాలి అధికారులు చూసిచూడనట్లు పదిలేయడంతో పుట్టగొడుగుల పుట్టుకొచ్చి రైతులను కష్టాన్ని నిలువునా దోచుకుంటున్నారు. టేకులపల్లి మండలం మండలానికి చెందిన కొందరు ఫెర్టిలైజర్ వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ఏజెన్సీ గ్రామాలైన 36 పంచాయతీలలో ఆదివాసి గిరిజన రైతుల ఆసరాగా చేసుకుని వారి అవసరాలను బట్టి వంటలకు పెట్టుబడులు పెడుతూ వంట దిగుబడి. వచ్చాక ఎటువంటి ఆంక్షలు లేకుండా వీరికే అమ్మే. విధంగా ముందే అగ్రిమెంట్ చేసుకుంటారు. పంట చేతికి వచ్చాక మొక్కజొన్న, దాన్యంలో తేమశాతం, తూరంలో తేడా, పెట్టిన పెట్టుబడి. వడ్డీలు, బారు వడ్డీలు, తరుగు రకదరాల సాకులు చెబుతూ రైతులను నిలువున దోచుకుంటారు.. దీనివల్ల ఒక్కొక్క రైతు వేలాది రూపాయలు కష్టపోతుండగా... దశారీ మాత్రం కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు. వ్యాపారం "మూడు పూలు ఆరు కాయలు'గా సాగుతుంది. అంటూలేదు. తరికో రకంగా కొనుగోలు చేసి అక్రమంగా మిల్లర్లకు తరలించి లక్షణల్లో బోదుకుంటున్నారు. దళారీ వ్యాపారి చైతుల కల్లాందగ్గరే కొనుగోలు చేసి డబ్బులు వెంటనే ఇస్తానంటూ రైతులను మభ్యపెట్టి కాంటాలో బస్తాకి 2 కేజీల తరుగు పేరుతో ఘరానా మోసం చేస్తున్నారు. వ్యాపాడి రైతుల నుండి కొనుగోలు చేసిన తదుపరి డబ్బుల కోసం కంటిచుట్టూ నెలల పాటు తిప్పుకుంటున్నాడని రైతులు ఆవేదన వ్యక్షణ చేస్తున్నారు. దళారుల దందాను అరకట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు స్వవపాదించడంతో దళారులు ఇష్టారాజ్యంగా రెచ్చిపోతు రైతులను మోసం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి టేకులపల్లి మండలంలో దళారీల వందాల పై చర్యలు తీసుకోవాలని స్థానిక ఆదివాసీ గిరిజన రైతులు కోరుకున్నారు.

# ఏఐఎస్ఇజిఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా మారం జగదీశ్వర్



**ఏటూరునాగారం డిసెంబర్31 గౌతమ్ న్యూస్ ప్రతినిధి:** అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఏఐఈజీఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సమావేశాలు డిసెంబర్ 28 నుండి 30 వరకు కలకత్తాలో జరిగాయి. ఈ సమావేశంలో ములుగు జిల్లా నుండి టీఎన్జీవో ములుగు జిల్లా కార్యదర్శి పోలురాజు మరియు 33 జిల్లాల రాష్ట్ర సంఘం బాధ్యులు మరియు 124 మంది తెలంగాణ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మెదక్ కలెక్టర్ రాజర్షి షా.....



**మెదక్, గౌతమ్ న్యూస్ డిసెంబర్ 31:-** ఆంగ్ల నామ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజర్షి షా శుభాకాంక్షలు తెలిపారు.

2024 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలనే ఆకాంక్ష వెలిబుచ్చారు. 2023 లో ఎదురైన అనుభవాలను సానుకూలంగా మల్చుకుని, 2024 నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ జిల్లాను మరింత వడివడిగా ప్రగతి పథాన పయనింపజేసేందుకు కలిసికట్టుగా కృషిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని కలెక్టర్ అభిలషించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జైలుకే

**-నూతన సంవత్సర వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి**
**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**
**-ఎస్సై గన్ రెడ్డి రమణారెడ్డి**



**టేకులపల్లి (గౌతమ్ న్యూస్) డిసెంబర్ 31**
టేకులపల్లి పరిధిలోని ప్రజలందరికీ ఎస్సై గన్ రెడ్డి రమణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు .ప్రజలు, యువత,డిసెంబర్ 31 వేడుకలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈరోజు, రేపు సాయంత్రం 6 గంటల నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యానికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త, పర్యవేక్షణ ఉండాలని, అందరు బాధ్యతయుతంగా వ్యవహరించాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని ఎస్సై గన్ రెడ్డి రమణారెడ్డి ప్రజలకు సూచించారు.

## పరవాడ అంగన్వాడి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 20వ రోజు అంగన్వాడీలు నినాదాలు



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ డిసెంబర్ 31** ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆదివారం పరవాడ బాలికల హాస్టల్ లో అంబేద్కర్ విగ్రహానికి, వాడు చీపురుపల్లి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి, లంకెలపాలెం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అంగన్వాడీ సమస్యలతో కూడిన మెమొరాండాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేసి నినాదాలు చేశారు వాడు చీపురుపల్లిలో ప్రభుత్వంతో కబడ్డీ ఆడుతూ నిరసన చేపట్టారు .అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రాడ్యుటీ చెల్లించాలని నినాదాలు చేశారు అంగన్వాడీల సమస్యలపై స్పందించాలని 20 రోజులుగా మహిళలు రోడ్డుపై కొచ్చి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ

అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాడ్యుటి అమలు కోసం పిల్లలు ,గర్భిణీ, బాలింతలకు మెరుగైన సేవలు నిధులు పెంపు కోసం గత 20 రోజులుగా అంగన్వాడి టీచర్లు ఆయాలు మినీలు నిరవధిక సమ్మె చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా ఉందని ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు పెంచాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన పరిష్కారం చేయలేదు శాంతియుతంగా దశలవారీ అ%శీ%దోళన చేసిన ప్రభుత్వ స్పందించలేదు తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి సెంటర్ మూసివేసి సమ్మెలోకి వెళ్లడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమే సమస్యను పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై బెదిరింపులో దిగి అంగన్వాడి సెంటర్లను బలవంతంగా తాళాలు పగలగొట్టి ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వమే ధ్వంసం చేస్తున్నది జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు తెలంగాణ కంటే వెయ్యి అదనంగా ఇస్తామని అమలు చేయలేదు సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయలేదు నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిన కార్మికుల జీతాలు పెంచడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు అంగన్వాడి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని గని శెట్టి హెచ్చరించారు ప్రభుత్వం వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత వహించాలని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు కే లక్ష్మి , ఎస్ విజయ,జానకి ,కే రత్నం,వరలక్ష్మి,, నారాయణమ్మ,తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కోరంకు టిపిటిఎఫ్ జిల్లా శాఖ అభినందనలు



**టేకులపల్లి ( గౌతమ్ న్యూస్) డిసెంబర్ 31::** ఇల్లందు శాసన సభ సభ్యులు కోరం కనకయ్య గారిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా కమిటీ నాయకులు టేకులపల్లి లోని వారి క్యాంపు కార్యాలయంలో కలుసుకొని అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు షెడ్యూలు విడుదలయ్యేటట్టు కృషి చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలోని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులు మంజూరు అయ్యేటట్లు చూడాలని,సి ఆర్ టి ల రెగ్యులరైజేషన్కు కృషి చేసి వారికి ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు ఇచ్చేటట్టు కృషి చేయాలని, ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ అయ్యేటట్టు చూడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, అవసరమైన కృషి చేస్తానని వారు జిల్లా కమిటీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జి.హరిలాల్ ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి,జిల్లా ఉపాధ్యక్షులు టి.సత్తిబాబు, వి.సరియా,జిల్లా కార్యదర్శి బి.బాలు, జిల్లా కౌన్సిలర్ తాటి భిక్షమయ్య, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.భాస్కరరావు,ఎం.రమణ,సభ్యులు ఎం.వెంకట్రామయ్య,కొట్టెం నాగేశ్వరరావు జి.నందా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఆల్వేస్ హెల్ప్ ఫర్ అథర్స్ ఫౌండేషన్ లివిజయవాడ టీం సభ్యులు



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ డిసెంబర్ 31** అహెూ ఫౌండేషన్ కో ఫౌజుడెర్ బాలకృష్ణ మాట్లాడుతూ. చిన్నారి కార్తీక ఇటీవలే మెదడు సంబంధిత క్యాన్సర్ నుంచి బయట పడింది. ప్రాణ హాని లేనప్పటికీ ,కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో తో పాప తల్లిదండ్రులు మన %ూనూ టశీబఅష్ఱశీఅ% ను సంప్రదించారు. ఎనిమిది నెలలకు పైగా ఆపరేషన్ కారణంగా మంచానికి పరిమితమైన కార్తీక ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న %ూనూ టశీబఅష్ఱశీఅ% సభ్యులు వారి కుటుంబాన్ని కలిసి 21,200/- రూపాయల ను కార్తీక ఫిజియోధరఫీ ఖర్చులకు అందించారు. ఈ కార్యక్రమంలో %ూనూ% సంస్థ వ్యవస్థాపకులు బాలకృష్ణ , కిషోర్, ఫైరోజ్ లతో పాటు లి%×+వీ% చైర్మన్ %ూ%.చరణ్ మరియు టీం సభ్యులు రిహాన పాల్గొన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి వారికి ఆర్థిక సహాయం చెయ్యాలని కోరుతున్నాము ..

## ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శ్రీ పట్టు వస్త్రాలు సమర్పణ

**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ డిసెంబర్ 31** నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ సతీసమేతంగా, తన సహచర ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, ఎక్స్ ఆఫిసియో సభ్యులు,అర్చకులు యనమండ్ర శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.కలసి మంగళవాయిద్యాల నేపథ్యంలో తరలి వెళ్లి పట్టువస్త్రాలు, పసుపు కుంకుమలు, పూలు, పళ్ళు సమర్పించారు. శ్రీ వెంకటేశ్వర దేవస్థాన చైర్మన్ శ్రీమతి సకల రాజ్యలక్ష్మి గోవిందరావు, ఈవో టి. రాజసులోచన లు వారిని సాదరంగా స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించారు. అర్చకులు శ్రీమాన్ గిరిబాబు, విజయబాబు, ప్రసాద్ లు శాస్త్రోక్తంగా స్వామి వారికి పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఇలా నూకాంబిక అమ్మవారి దేవస్థానం నుంచి తన సోదరుడైన వెంకటేశ్వరునికి పట్టు వస్త్రాలు, సారె తీసుకొచ్చిన విధానం చాలా ఆనందకరమనీ, గతంలో 40 ఏళ్ల క్రితం ఈ రెండు దేవస్థానం ల మధ్య వుండే ఈ సాంప్రదాయాన్ని తిరిగి ప్రారంభించినందుకు శ్రీ నూకాంబిక




అమ్మవారి ధర్మకర్తలమండలి ని అభినందించారు. ఇటీవల రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ గుడివాడ అమర్నాథ్ ఆశీస్సులతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన చైర్మన్ సకల రాజ్యలక్ష్మి, గోవిందరావు దంపతులను, ధర్మకర్త సుంకర వెంకటేశ్వర్రావు ని శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం తరపున చైర్మన్ కొణతాల మురళీకృష్ణ శాలువా కప్పి అభినందించారు. సతీసమేతంగా తరలివచ్చిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ మరియు ధర్మకర్తలకు వేదమంత్రాలతో స్వామి వారి ఆశీర్వచనాలు అందించి, సాలువాలు కప్పి, ప్రసాదం అందించారు. అనంతరం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలు విజయరామరాజుపేట శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో విజయరామరాజు పేట గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటి చైర్మన్ ఆళ్ల రామచంద్రరావు, కార్యదర్శి ఆడారీ స్వామి, గ్రామ కమిటి చైర్మన్ ఆళ్ల శివరామ సత్యనారాయణ, ఉత్సవ ప్రతినిధులు ఆడారి శ్రీను, దొడ్డి హరి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాల కృషి ప్రశంసనీయం!

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ వనపర్తి ప్రతినిధి గౌతమ్ న్యూస్ జనవరి 1** గ్రామీణ ప్రాంతాలలో రోగాలను ముందుగానే పసిగట్టకపోవడం వల్ల వేలాది రూపాయలు ఆస్పత్రుల్లో ప్రజలు ఖర్చు చేసుకోవాల్సి వస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరు రోగాన్ని ముందుగానే పసిగట్టేందుకు వివిధ రకాల రక్తపరీక్షలు చేయించుకోవాలని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడుతున్నాయని రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు నాగర్ కర్నూలు జిల్లా పెద్దపుతపల్లి






మండలం కల్వకోల్ గ్రామంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ యూనివర్సిటీ ఆఫ్ పి జి కళాశాల పాలమూరు యూనివర్సిటీ మరియు ఎస్వీఎస్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోగాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల రోగ మితిమీరిన తర్వాత ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరు రోగాన్ని ముద్దుగానే పసిగట్టి తగిన వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన పాలమూరు యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కల్వకోలు గ్రామ మాజీ సర్పంచ్ ఎం గాలెన్న ఎస్వీఎస్ హాస్పిటల్ సిబ్బందిని ఆయన అభినందించారు ఈ సందర్భంగా ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 300 మంది పాల్గొనగా అందులో 15 మందిని ఎంపిక చేయగా మరో 30 మంది బ్లడ్ డొనేషన్ మరో 15 మంది కంటి చూపుతో బాధపడుతున్నట్టు నిర్ధారించినట్లు పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం గాలేన్న తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామంలో తన పుట్టిన ఊర్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం తమకు గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు తమ గ్రామంలో ఆర్థికంగా వెనుకబడ్డ పేద ప్రజలను ఆదుకోవడానికి తన వంతు కృషి చేయడానికి ముందుకు రావడం జరిగింది అని ఇందులో భాగంగానే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో మరెన్నో ఉచిత శిబిరాలు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి పేద ప్రజలు ఆదుకుంటామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి పెద్దకొత్తపల్లి మండల పరిషత్ అధ్యక్షులు ప్రతాప్ గౌడ్ జడ్పిటిసి గౌరమ్మ ఆ గ్రామ సర్పంచ్ ఉజ్వల మాజీ సర్పంచ్ పెబ్బేటి విజయుడు దేవుని తిరుమలపురం సర్పంచ్ సత్యం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రైవేట్ కళాశాలలో పాఠశాలల రాష్ట్ర అధ్యక్షునిగా కాటేపాగ హుస్సేన్ ఎంపిక !!



**నాగర్ కర్నూల్ వనపర్తి ప్రతినిధి గౌతమి న్యూస్ జనవరి 1**
తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలలో మరియు పాఠశాలల రాష్ట్ర అధ్యక్షునిగా నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన దళిత విద్యార్థి నాయకుడు కాటేపాగ హుస్సేన్ మాదిగ ఎంపికయ్యారు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ప్రైవేట్ కళాశాల పాఠశాల ప్రజాసంఘాల నాయకుల సమావేశంలో ఈ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యార్థి సమస్యలను పరిష్కరించేందుకు నూతన రాష్ట్ర అధ్యక్షులు కాటేపాగ హుస్సేన్ ఎంపిక కావడం పట్ల పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు చిన్ననాటి నుంచి హుస్సేన్ మాదిగ విద్యార్థి సంఘ నాయకునిగా అనేక ఉద్యమాలు చేపట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేసి ప్రభుత్వాలను కనువిప్పు కలిగే విధంగా ఆయన కృషి సేవలు ప్రశంసనీయమని పలువురన్నారు ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో పాఠశాలలో అధిక ఫీజు వసూళ్లకు తట్టుకోలేక విద్యను మధ్యలోనే మానివేస్తున్నారని ఆయన ఆవేదన చేశారు ఈ సందర్భంగా ఈ రాష్ట్రంలో అధిక ఫీజుల భారాన్ని తగ్గించేందుకు పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు ఒంటి అనేక సమస్యలపై తాను పోరాటం కొనసాగిస్తానని ప్రైవేట్ కళాశాల పాఠశాల యజమాన్యాలు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం నిర్ధారించిన ఫీజులను వసూలు చేయాలని పేద విద్యార్థులకు ఫీజులు రైతు కల్పించాలని హుస్సేన్ మాదిగ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు

# ములుగు ప్రాంతానికి రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తా

### పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క

**ఏటూరునాగారం (ములుగు) డిసెంబర్31 గౌతమ్ న్యూస్ ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రంలోని పంపు హౌస్ నుండి జంగాల పల్లి బంజరు పల్లి గ్రామాల చెరువులకు సాగు వదిలిన పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడుతూ తలపునే గోదావరి



ఉన్న ఈ ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు మన నీళ్లను తీసుకుపోయి గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి అన్యాయం చేసింది అనిరామప్ప రిజర్వయర్ చేసి పక్క నియోజక వర్గాలకు సాగు నీరు తీసుకుపోయి మనకు మాత్రం చుక్క నీరు ఇవ్వకుండా మన రైతాంగానికి గత ప్రభుత్వం అన్యాయం చేసింది ఈ ప్రాంత రైతులకు త్వరలోనే రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా నేను కృషి చేస్తానని త్వరలోనే ముఖ్య మంత్రి ని కలిసి పంపు హౌస్ నుండి మిగితా మండలాలకు కూడా సాగు నీరు ఇచ్చే విధంగా చూస్తానని మంత్రి సీతక్క అన్నారు.
ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# గార్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

**గౌతమ్ న్యూస్ ప్రతినిధి గార్ల డిసెంబర్ 31** జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గార్ల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్సై జీనత్ కుమార్. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు గండిసీతారాం గౌడ్ ముందుగా కేక్ కట్ చేయించి జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ విద్యార్థులకు సహాయార్థం పరీక్షప్యాడ్స్, పుస్తకములు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రులకు ఊరుకు పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు విద్యార్థినిలు ,టీచర్స్ పలువురు పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ ఎన్నికల షెడ్యూల్ లోపు ఆరు గ్యారెంటీలు

# అమలు చేయాలి

- కోడ్ పేరిట గ్యారెంటీల ఎగవేస్తారేమో?
- యాసంగి పంటకైన బోనస్ ఇవ్వండి
- కేసీఆర్ హయాంలోనే పది లక్షల ఆరోగ్య శ్రీ అమలైంది
- సీఎం స్థాయి వ్యక్తి వాహనాలు దాచిపెట్టారని మాట్లాడటం సరికాదు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన సరికాదు
- పార్లమెంట్ ఎన్నికల్లో మా వ్యూహాలు మాకున్నాయి
- తన్నీరు హరీశ్ రావు
- బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో చిట్ చాట్



**సిద్దిపేట జిల్లా :**

పార్లమెంట్ ఎన్నికల (ఎంపీ) షెడ్యూల్ లోపు కాంగ్రెస్ హామీనిచ్చిన ఆరు గ్యారెంటీలకు జీవో, మార్గదర్శకాలు జారీ చేసి అమలు చేయాలని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారని.. మార్చి 17 తో వంద రోజులు పూర్తవుతాయన్నారు. రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే పార్లమెంట్ ఎన్నికల కోడ్‌ని సాకుగా చూపి హామీలను అమలు చేయరేమోననిపిస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే ఎలా అనే అనుమానాలు ఉన్నాయని చెప్పారు. దరఖాస్తులతో కోడ్ వరకు సాగదీసి కోడ్‌ను సాకుగా చూపి హామీలను అమలు చేయరనిపిస్తుందన్నారు. బడ్జెట్ పెట్టకుండా ఓట్ ఆన్ అకౌంట్ పెట్టి దాటవేస్తారేమోనని అని చెప్పారు. ఫిబ్రవరిలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ప్రకటించడమని, ఈ ఖరీఫ్‌లో ఎలాగూ బోనస్ ఇవ్వలేదని.. యాసంగి పంట కూడా పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే వస్తుందన్నారు. పంటకు బోనస్‌పై ఇప్పుడు విధానపరమైన నిర్ణయం తీసుకోకపోతే యాసంగిలో రైతులు నష్టపోతారన్నారు. డిసెంబర్ 9 గడిచిపోయినా వాటి అమలు కాలేదని ప్రజలు ఆందోళనలో ఉన్నారన్నారు. రైతుబంధు డబ్బులపై మా ప్రభుత్వం అపుడు ప్రతిరోజూ ప్రెస్‌నోట్ ఇచ్చేదన్నారు. అసెంబ్లీలో శ్వేతపత్రాలు ఇచ్చిన వారికి రైతుబంధు డబ్బులపై ప్రతి రోజూ ప్రెస్‌నోట్ ఇవ్వడంలో ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీరు చూస్తుంటే దాటవేత ఎగవేత అన్నట్టుగా ఉందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.పది లక్షల పెంచామన్నారని.. ఎంత మందికి వర్తించిందో వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పది లక్షల ఆరోగ్య శ్రీ అమలైందని చెప్పారు. నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి, రాహుల్, ప్రియాంక ఇచ్చిన హామీలకు విరుద్ధంగా మాట్లాడారన్నారు. జాబ్ కేలండర్ ప్రకటించిన వాళ్లు ఇప్పటి నుంచే మార్గదర్శకాలు రూపొందించుకోవాలని కదా? అని ప్రశ్నించారు.

**కొత్త వాహనాలు సీఎం వాడరా...?**

సీఎం స్థాయి వ్యక్తి వాహనాలు దాచిపెట్టడం అని మాట్లాడటం సరికాదన్నారు. బులెట్ ప్రూఫ్ కోసం వాహనాలు ఎవ్వరైనా విజయవాడకు పంపాల్సిందేన న్నారు. అవి సీఎం వాడుకోరా? ప్రభుత్వం వాడుకోదా? అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లోగా కాంగ్రెస్ గ్యారెంటీలకు మార్గదర్శకాలు ఇచ్చి జీవోలు విడుదల చేయాలన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడితేనే గ్యారంటీలు సరిగా అమలవుతాయని.. లేకపోతే అన్నింటికీ కోతలు తప్పవన్నారు.

**ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనలు..**

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతున్నాయని హరీశ్ రావు ఆరోపించారు. నర్సాపూర్, జనగామ, హుజూరాబాద్, సంగారెడ్డి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వకుండా.. ఓడిపోయిన కాంగ్రెస్ నేతలకు అధికారులు ఆహ్వానాలు పంపారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలకు అవమానం జరుగుతోందని ఆరోపించారు. అసెంబ్లీలో సీఎం 119 ఎమ్మెల్యేలను సమాన దృష్టితో చూస్తామని చెప్పారని.. ఇప్పుడేం జరుగుతోందని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్న సమయంలో ప్రోటోకాల్‌ను ఉల్లంఘించలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు తమ వ్యూహాలు తమకు ఉన్నాయని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్ని స్థానాల్లో గెలుపొడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పల్లె బాలకిషన్ గౌడ్

**సిద్దిపేట జిల్లా :**



సిద్దిపేట కోమటి చెరువు ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పల్లె బాలకిషన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గౌరవ అధ్యక్షులుగా బొమ్మల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కెమ్మసారం రాజేశ్, ఉపాధ్యక్షులుగా పల్లె భాస్కర్ గౌడ్, గంధం కరుణాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా బొల్గం అంజయ్య గౌడ్, కోశాధికారిగా చుక్క చంద్రం, ప్రచా ర కార్యదర్శిగా కొలమద్ది విజయసాగర్, అడ్వైజర్ కమిటీ సభ్యులుగా మెర్గు యాదగిరి, మిద్దె రవి, పిండి అరవింద్, నాయిని జయపాల్ రెడ్డి, కెమ్మసారం దుర్గయ్య, కొండ రాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పల్లె బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సస్పెండ్

- పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదు
: బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి

(రంగధాంపల్లి శ్రీను జనజాగృతి)

భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా కో కన్వీనర్ గా కొనసాగుతున్న కృష్ణమాచారి ని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఇష్టారీతిన పోస్టులు పెడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని భావిస్తున్నందున అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ తీర్మానించినట్టు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు విరుద్ధంగా వ్యవహరించిన వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించి, క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడితే పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన పేర్కొన్నారు.

## కొత్త ఆశయాలతో ముందుకెళ్దాం

- ప్రతి ఇంటా సంతోషం వెల్లి విరియాలి
- తన్నీరు హరీశ్ రావు
- జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సిద్దిపేట జిల్లా :**



ఈ ఏడాది ఎన్నో కొత్త ఆశయాలతో, సరికొత్త ఆలోచనలతో, లక్ష్యాలను సాధించి ముందుకు పోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా ప్రజలకు హరీశ్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటు న్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ప్రణాళికతో ముం దుకు సాగాలన్నారు. మీరు ఏర్పరచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని కోరారు. 2023 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 లోకి అడుగుపె డుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మరోసారి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు

పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ డిసెంబర్ 31:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక నేతలు, కార్యకర్తలతో రాష్ట్రరవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేక్ కట్ చేశారు, అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకలు రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఈ వేడుకలను జరుపుకొని, నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కి కృషి చేస్తానన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, పత్రికా మిత్రులకు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## దుద్దెడ స్వయంభు శంభు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ రామన్న పంతలు మృతి




**కొండపాక డిసెంబర్ 31** కొండపాక మండలం దుద్దెడ స్వయంభు శంభు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ గొల్లపల్లి రామచంద్రమూర్తి శర్మ( రామన్న పంతులు) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. శిథిలావస్థలో చేరుకున్న శంభు దేవాలయాన్ని రామన్న పంతులు మార్గదర్శకత్వంలో 2014 నుంచి దినదినం అభివృద్ధి దశలో చేరుకుంది. దేవాలయం తో పాటు దుద్దెడ గ్రామ అభివృద్ధిలో ఆయన పాత్ర ఉంది. రా పంతులు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 125 డివిజన్ కాలనీవాసులు



**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ మల్లరెడ్డి నగర్, ద్వారకానగర్, మహాదేవపురం వాసులు కృష్ణా రెడ్డి మరియి దేవేందర్ రెడ్డి వారి మిత్ర బృందం 100 మంది రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంతిరెడ్డి పున్నారెడ్డి, నర్సింగరావు, దరువు అంజన్న, నర్సింహారెడ్డి, రాజేందర్ రెడ్డి, విజయ్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యస్.ఎన్.ఆర్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ...



**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ లో ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన యస్.ఎన్.ఆర్ ఫుడ్ కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్యతమైన ఆహారని ప్రజలకు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సోమేష్ యాదవ్ డివిజన్ ప్రెసిడెంట్ లు విజయ్ రామ్ రెడ్డి, రుద్ర అశోక్, పుప్పల భాస్కర్, పోలే శ్రీకాంత్, బౌరంపేట పాక్స్ డైరెక్టర్లు జీతయ్య, శ్రీనివాస్ యాదవ్ స్థానిక నాయకులు, యజమానులు, తదితరులు పాల్గొన్నారు...

## నర్మెట ఆటో యూనియన్ అధ్యక్షుడుగా కృష్ణ ఎన్నిక

- నర్మెట శ్రీ బాల వీరాంజనేయ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**నంగునూరు, డిసెంబర్ 31 :** నర్మెట శ్రీ బాల వీరాంజనేయ ఆటో యూనియన్ అధ్యక్షుడుగా నార్లపురం కృష్ణ ఎన్నికయ్యారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెట గ్రామంలో శ్రీ బాలవీరాంజనేయ ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షుడుగా లింగంపల్లి రాజు,కోశాధికారిగా కలకుంట్ల బాబు, ప్రధాన కార్యదర్శిగా నందగిరి వెంకటేశ్, రైటర్స్ గా గట్టు రాజు, గట్టు మల్లేశం లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆటో యునియన్ అభ్యున్నతి కోసం తోడ్పడతామని, అందరికీ అందుబాటులో వుండి అండగా ఉంటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా అమీన్పూర్



**అమీన్పూర్** అమీన్పూర్ మున్సిపాలిటీని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు 65 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో ఏర్పాటు చేసిన 108 వీధి దీపాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానంగా అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత తెలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ నూతన డైరీ ఆవిష్కరణ



**సంగారెడ్డి :** నూతన సంవత్సరం 2024 వ డైరీ ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదరం రాజనర్సింహ చేతుల మీదుగా ఆదివారం సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ సయ్యద్ సాబెర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించబడినది. ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారికి ఉపాధ్యాయ సమస్యలు ఒకటో తారీఖున జీతాలు రాకపోవడం ,గత కొన్నేళ్లుగా పదోన్నతులు ,ట్రాన్స్ఫర్స్ లేకపోవడం ,జిపిఎఫ్, మెడికల్ రియంబర్స్మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పలు రకాల ఆర్థిక బిల్లులు పెండింగ్లో ఉండడం, కొన్నాలుగా విద్యారంగం నిర్లక్ష్యానికి గురవడం మొదలగు సమస్యలు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రతిగా సానుకూలంగా స్పందిస్తూ ప్రజా ప్రభుత్వం ,ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం మీకోసం పనిచేస్తుందని మీ సమస్యలను పరిష్కరించబడతాయని అన్నారు. ప్రజలు ముఖ్యంగా ఉద్యోగ ,ఉపాధ్యాయుల వల్లే మా ప్రభుత్వం అధికారంలో రావడం జరిగిందని వారి నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు అ%శీ%దే విధంగా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాథోడ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి ఆఫీస్ జీవన్ రాథోడ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి పటాన్చెరు మండల అధ్యక్షులు సుందర్రావు ,జిల్లా నాయకులు కిషన్ సిద్ధారెడ్డి ,రూప్సింగ్ ,ఖయ్యూం ,ఎన్ కే షా అలీ, నరసింహ రాజు, శ్రీనివాసులు, యాదగిరి, ప్రకాష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడుగా మహమ్మద్ సిద్ధిఖ్



**సంగారెడ్డి :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ సిద్ధిఖ్ నీ నియమిస్తున్నట్టు ఆదివారం టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆర్ అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ అహ్మద్ తెలిపారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారి యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేకుల పంపిణీ



**సంగారెడ్డి :** పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గంలోని చర్చిలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేకులను పంపిణీ చేశారు. పాస్టర్లు ప్రార్థనలు చేసి మాణిక్యం ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్నం రవితేజ,మాణిక్యం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జర్నలిస్టుల నివేశన

# స్థలాల్లో అక్రమాలు జరగాయి

- రద్దు చేయాలని కలెక్టర్ ను ఆదేశించా..
- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు నివేశన స్థలాలిస్తాం...
- అర్హులైన జర్నలిస్టుల జాబితా బాధ్యత టి యు డబ్ల్యూ జే చూసుకుంటుంది
- అందులో మా ప్రమేయం కానీ, కాంగ్రెస్ నేతల ప్రమేయం కానీ ఉండదు
- కరీంనగర్ చుట్టుపక్కల భూముల ఆక్రమణలు జరిగాయి
- భూ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతాం..
- అన్యాయానికి గురైన బాధితులు ఫిర్యాదులు ఇవ్వండి...
- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**కరీంనగర్, డిసెంబర్ 31:** గతంలోని తప్పిదాలను సరిదిద్ది అర్హులైన ప్రతి జర్నలిస్టుకు నివేశన స్థలాలు అందజేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఇటీవల పంపిణి చేసిన జర్నలిస్టుల నివేశన స్థలాలలో అక్రమాలు జరగడంతో వాటిని నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చామనిస్పష్టం చేశారు. త్వరలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అర్హులైన జర్నలిస్టుల లిస్టు తయారుచేసి నోటీసు బోర్డు అంటించి, ఆ తర్వాత తన దృష్టికి తీసుకువస్తే వాటికి ప్రభుత్వ ఆమోదముద్ర వేయిస్తానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కరీంనగర్ కు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలకు ఆదివారం స్థానిక ప్రెస్ భవన్ లో టీయుడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. అంతకుముందు కట్ట రాంపూర్ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు రవి శర్మ, ప్రసాద్ శర్మ , సుగుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా యూనియన్ అధ్యక్షుడు తాడూరు కరుణాకర్ మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్, ఎమ్మెల్యే సత్యనారాయణలను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలను అందించి జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, భూ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని, ఎవరైనా అన్యాయానికి గురైన బాధితులుంటే పోలీసులకు ఫిర్యాదులు చేయాలని సూచిస్తూ, బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు. పదవులు, అధికారం శాశ్వతం కాదని, పత్రిక స్వేచ్ఛను రక్షిస్తామని, పత్రిక వ్యవస్థ, జర్నలిస్టులు కూడా



తమ బాధ్యతను విస్మరించవద్దని కోరారు. గడచిన దశాబ్ద కాలంలో జర్నలిస్టులు అనేక అవమానాలు, వేధింపులకు గురయ్యారని చెప్పారు. నాయకుల అడుగులకు మడుగులొత్తే వ్యవస్థ మారాలని, జర్నలిస్టుల నుండి పరిశోధనాత్మక వార్తలు రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రాధాన్యత క్రమం ప్రకారం వాటిని పరిష్కరిస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కరిస్తామని అన్నారు.
తమ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని జర్నలిస్టులు వినియోగించుకోవాలని సూచించారు. మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ, ఒకప్పుడు పత్రికలో వార్త వస్తే చర్యలుండేవని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషిచేస్తుందని, అన్నిసమస్యలను తప్పకుండా పరిష్కరిస్తుందని అన్నారు. టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు తాడూరు కరుణాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను వివరించారు.
అర్హులైన జర్నలిస్టులందరికీ నివేశన స్థలాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్మూరి విజయసింహారావు, ఈద మధుకర్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎలగందుల రవీందర్, జానంపేట మారుతి స్వామి, జిల్లా కోశాధికారి సందీప్, నాయకులు అసద్, జగన్నాథ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగం రాజులతో పాటు వివిధ ప్రెస్ క్లబ్ బాధ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం బిఎంఎస్ రాజీలేని పోరాటం

### కనీస వేతన చట్టసవరణ, కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..
### బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ జి...



**కరీంనగర్, డిసెంబర్ 31:**
కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ ( బి ఎం ఎస్) రాజీ లేని పోరాటం చేస్తుందని బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ జి అన్నారు . ఆదివారం కరీంనగర్ లోని స్థానిక విద్యార్థి భవన్లోభారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కరీంనగర్ లో అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని, ఆ కార్మికుల కుటుంబాల అభివృద్ధి , సంక్షేమం కోసం బి.ఎం.ఎస్ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, 13 సం,, లుగా కార్మికులు కనీస వేతన చట్ట సవరణ కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వం ఐన కార్మికులను గుర్తించి కనీస వేతన చట్ట సవరణ చేసి, కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ పప్పుల సురేష్ మాట్లాడుతూ కార్మికులను విస్మరించే ప్రభుత్వాలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.
జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బిఎంఎస్ ముందుండి పోరాటం చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాస్, గజ్జెల హరికాంత్, నోముల ప్రసాద్, నక్క అరుణ్, ఆముదుర్తి రవి, రేణిగుంట శంకర్, ఆకుల తిరుపతి, బూర్ల తిరుపతి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## మనసును గెలిస్తే

# ప్రపంచం మీ గుప్పిట్లో

ఎంచుకున్న లక్ష్యాలను చేరితే జీవన సాఫల్యత సాధించినట్లే. తల్లితండ్రుల పెంపకం, గురు బోధనలు, స్నేహితుల ఆలోచనల ద్వారా పరిణతి, పౌర సమాజం నేర్పే క్రమశిక్షణ, నిరంతర శ్రమ స్వేదం, సమాజ ఎత్తి పొడుపులు లాంటివి మన స్వంతం అయితే మన వెంట పరీక్షా గెలుపు ఫలితాలు ఆహ్వానిస్తాయి. ఉన్నత లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం, ప్రణాళికాబద్ధంగా కృషి చేయడం, మన మనసుతో పాటు పంచేంద్రియాలను నియంత్రించుకుంటూ ఏకాగ్రతతో క్రమశిక్షణాయుత కృషి చేస్తేనే మనం అనుకున్న శిఖరాలను చేరడం సాధ్యపడుతుంది. “మనసును గెలిచి వారు లోకాన్ని సహితం జయించగలడని” మానవ చరిత్ర ఉద్బోధిస్తున్న ది. గమ్యస్థానం కన్న ప్రయాణాన్ని ఆస్వాదించడం నేర్చుకోవాలి. ప్రయాణాన్ని ఎంజాయ్ చేస్తే గమ్యం దగ్గరవుతుంది, సులభంగా చేరేందుకు తోడ్పడుతుంది. మనం ఇతరులతో మాట్లాడే ముందు మనతో మనం మాట్లాడుకోవడం అలవర్చుకోవాలి. మన మనసుతో మనం ముచ్చటిస్తూ నిత్య ప్రేరణ, పొరపాట్ల సవరణలు చేసుకుంటూ ముందుకు సాగి పోవాలి.

మనసు మహాశక్తివంతం:

మనిషికి మనసే శక్తివంతమైన ఆస్తి. మనసును సన్మార్గంలో వాడితే ఖ్యాతి స్వంతం అవుతుంది. మనిషంటేనే మనసు అని తెలుసుకోవాలి. మనిషి మనసు అంటే ఓ దివ్యమైన దేదీప్యమాన వెలుగు. మనసంటే మన హృదయం, ఆత్మ, ప్రవర్తన, కర్మ, ఆలోచన, జ్ఞానం, ఆలోచనాశక్తి, జ్ఞాపకశక్తి అని అర్థం చేసుకుంటాం. భగవంతుడికి పరిచయం కాని మానవ మనసు ఏకాకి మాత్రమే. మన ఆత్మను పరమాత్మ దశకు చేర్చడమే సఫల జీవనయాత్ర. ఓటమికి భయపడుతూ ఆడితే గెలుపు దూరం



అవుతుంది. గెలవగలను అనుకుంటూ ఆడితే ఓటమి భయపడి పరుగు తీస్తుంది. మనసులో స్థిర నమ్మకంతో చేతల్లో దృఢ శక్తి ధార జతగడితే విజయ తీరం దగ్గరవుతుంది. మన మనసును మనమే నియంత్రించుకోవాలి, మరొకరి చేతుల్లో పెట్టరాదు. మన మనసును మనమే వాడితే రాజు అవుతాం, మన మనసును మరొకరి చేతుల్లో పెడితే బానిసవుతాం. మనసును గెలవడానికి యోగా, తపోధ్యానం, ప్రాణాయామం లాంటివి ఉపకరిస్తాయి.

మనసును గెలిచే మార్గాలు:

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలి. మన వినూత్న ఆలోచనలతోనే మన జీవితాల్లో సకారాత్మక మార్పు వస్తుంది. మనసు పెట్టి సాధన చేస్తే సాఫల్యత మన స్వంతం అవుతుంది. పనిపై ఏకాగ్రత, అనుకున్న లక్ష్యంపై దృష్టి, సంప్రదాయాలకు దూరంగా వినూత్న ఆలోచనలు జోడించడం, సానుకూల ఆలోచనల సంపద, ధ్యానంతో ఏకాగ్రతను ఏకీకరణం చేయడం లాంటివి మనసును గెలిచే మార్గాలు. మనం అధిగమించగల అతి పెద్ద అవరోధం మన మనసు మాత్రమే అని తెలుసుకోవాలి. సహృదయం అన్నింటికన్న కాంతివంతం. మనం వచ్చింది పోయే దానికి కాదు. మనం పోయిన తర్వాత కూడా జన నాలుకల్లో బతకడానికని తెలుసుకోవాలి. మనసును గెలవడమే గెలుపుకు తొలి సోపానమనే జీవన రహస్యం అర్థం చేసుకోవాలి.

గమ్యం గూర్చి మాత్రమే ఆలోచిద్దాం, అడ్డంకులు/దారి మలుపులు/స్పీడ్ బ్రేకర్స్ గూర్చి కాదు. శత్రువును గెలిచే ముందు మన మనసును గెలవడం నేర్చుకుందాం. లక్ష్యం చేరితే వచ్చే ఫలితం కన్న లక్ష్య సాధనలో ఎదురైన అనుభవాలు మిన్న అని మరువకూడదు. ఇతరుల మనసును గెలిచే ముందు మన మనసును మనమే గెలవడం శుభం పరిణామం. విజేతలు ఎవరూ విలక్షణ పనులు చేయరని, మనం చేసే పనులనే వారు మనసు పెట్టి విభిన్నంగా చేస్తారని తెలుసు కోవాలి. ఇతరుల మనసులు గెలవడానికి ముందు మనం మన మనసులను గెలిచి సాగిపోదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి